మీ వార్త మాకు పంపండి: 92949 92992

08.06.2024 | కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల

సంపుటి 01 | సంచిక 57

TELANGANA CAPITAL EVENING EDITION

# తెలంగాణ క్యాపిటల్

TELANGANA CAPITAL NEWS

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

సాయంకాల పత్రిక www.telanganacapitalnews.com

పేజీలు 4

# టీపీసీసీ చీఫ్‌గా పొన్నం?

**ఈసారి బీసీలకే పార్టీ పగ్గాలు**

**ఇప్పటికే ఢిల్లీ చేరుకున్న సీఎం రేవంత్**

**పార్టీ చీఫ్, మంత్రివర్గ విస్తరణపై అధిష్టానంతో భేటీ**

**పార్టీ అధ్యక్షుడిగా ప్రభాకర్ గౌడ్ వైపే మొగ్గు**

**నేడో రేపో అధికారిక ప్రకటన**

(తెలంగాణ క్యాపిటల్ బ్యూరో, కరీంనగర్) జిల్లాను మరో ఉన్నత పదవి వరించబోతోంది. కాంగ్రెస్ పార్టీ చీఫ్‌గా జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నియామకం కానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆయన నియామకానికి సంబంధించి అధిష్టానం డిసైడ్ అయినట్లుగానూ సమాచారం. నేడో రేపో అధికారికంగా పొన్నం పేరును ప్రకటిస్తారని ఢిల్లీ వర్గాల ద్వారా తెలిసింది. సీడబ్ల్యూసీ మీటింగ్‌లో పాల్గొనడానికి ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. అక్కడే టీపీసీసీ చీఫ్, మంత్రి వర్గ విస్తరణపై అధిష్టానంతో చర్చించనున్నారు. అయితే.. ఈసారి టీపీసీసీ చీఫ్ పదవి బీసీ సామాజికవర్గానికి చెందిన వారికి ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడంతో.. ఆ సామాజికవర్గం నుంచి పొన్నం ప్రభాకర్ గౌడ్ ముందు వరుసలో ఉన్నారు. అందుకే.. ఆయన పేరును దాదాపు ఖరారు చేసినట్లుగా సమాచారం అందుతోంది.

2







## జూనియర్ కళాశాలల మాయ

**లక్షల్లో ఫీజుల వసూళ్లు..**

**విద్యార్థి ఆర్.టి.ఎఫ్ స్వాహా**

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్: జిల్లాలోని ప్రముఖ జూనియర్ కళాశాలలు విద్యార్థుల నుండి లక్షల్లో ఫీజులు వసూళ్లు చేస్తున్న సంగతి తెలిసిందే. కానీ విద్యార్థికి ప్రభుత్వం నుండి వచ్చే ఫీజు రీయింబర్స్‌మెంట్ రెండు సంవత్సరాలకు కలిపి సుమారు ఒక్కో విద్యార్థికి నాలుగు వేల రూపాయలు కళాశాలల యాజమాన్యం కాజేస్తున్నాయి. నగరంలోని ప్రముఖ కళాశాలల్లో ఒక్కో సంవత్సరం సుమారు ఐదు వేల నుండి పది వేల విద్యార్థులు చదువుకుంటున్నారు. సుమారు పదివేల మంది విద్యార్థులు అనుకున్నా సంవత్సరానికి రెండు కోట్ల రూపాయలు అదనంగా లాభమే.

ఇలా ప్రముఖ కళాశాలలో జరిగే కోట్ల రూపాయల ఆర్టీఎఫ్ స్కామ్ రేపటి 'తెలంగాణ క్యాపిటల్' సంచికలో మీ ముందుకు..






హైదరాబాదులోని రామోజీ గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు శనివారం ఉదయం మృతి చెందారు. మంత్రి పొన్నం ప్రభాకర్, శాసన సభాపతి గడ్డం ప్రసాద్, ఎమ్మెల్యేలు నివాళులర్పించారు.

# టీపీసీసీ చీఫ్‌గా పొన్నం?

**ఈసారి బీసీలకే పార్టీ పగ్గాలు**

**ఇప్పటికే ఢిల్లీ చేరుకున్న సీఎం రేవంత్**

**పార్టీ చీఫ్, మంత్రివర్గ విస్తరణపై అధిష్టానంతో భేటీ**

**పార్టీ అధ్యక్షుడిగా ప్రభాకర్ గౌడ్ వైపే మొగ్గు**

**నేడో రేపో అధికారిక ప్రకటన**



(తెలంగాణ క్యాపిటల్ బ్యూరో, కరీంనగర్)

జిల్లాను మరో ఉన్నత పదవి వరించబోతోంది. కాంగ్రెస్ పార్టీ చీఫ్‌గా జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నియామకం కానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆయన నియామకానికి సంబంధించి అధిష్టానం డిసైడ్ అయినట్లుగానూ సమాచారం. నేడో రేపో అధికారికంగా పొన్నం పేరును ప్రకటిస్తారని ఢిల్లీ వర్గాల ద్వారా తెలిసింది. సీడబ్ల్యూసీ మీటింగ్‌లో పాల్గొనడానికి ఢిల్లీ వెల్లిన సీఎం రేవంత్ రెడ్డి.. అక్కడే టీపీసీసీ చీఫ్, మంత్రి వర్గ విస్తరణపై అధిష్టానంతో చర్చించనున్నారు. అయితే.. ఈసారి టీపీసీసీ చీఫ్ పదవి బీసీ సామాజికవర్గానికి చెందిన వారికి ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడంతో.. ఆ సామాజికవర్గం నుంచి పొన్నం ప్రభాకర్ గౌడ్ ముందు వరుసలో ఉన్నారు. అందుకే.. ఆయన పేరును దాదాపు ఖరారు చేసినట్లుగా సమాచారం అందుతోంది.

### ఉద్యమ నాయకుడిగా ప్రయాణం

పొన్నం ప్రభాకర్ తన కాలేజీ డేస్ నుంచే విద్యార్థి సంఘాల్లో పనిచేశారు. 1987-1988 సమయంలో ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల యూనియన్ అధ్యక్షుడయ్యాడు. 1987 నుండి 1989 వరకు నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యూఐ) జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1987 నుండి 1988 వరకు కరీంనగర్ జిల్లా కళాశాలలకు కన్వీనర్‌గా కూడా పనిచేశారు. 1989 నుండి 1991 వరకు ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శిగా, 1992 నుండి 1998 వరకు ఎన్ఎస్‌యూఐ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగారు. తరువాత 1999 నుండి 2002 వరకు ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడిగా మళ్లీ ఎన్నికయ్యారు. 2002 నుండి 2003 వరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2002 నుండి 2004 వరకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా సెల్ కోఆర్డినేటర్‌గా పనిచేశారు. అతను డీసీఎంఎస్ అధ్యక్షుడిగా, తరువాత రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్‌గా కొనసాగారు. 2009లో కాంగ్రెస్ టికెట్‌పై 15వ లోక్‌సభకు ఎంపీగా ఎన్నికయ్యారు. వివిధ పార్లమెంటరీ కమిటీలకు సభ్యుడిగా ఉన్నారు.

### ఉద్యమంలో కీలక పాత్ర

తెలంగాణ ఉద్యమంలో పొన్నం ప్రభాకర్ చురుకుగా పాల్గొన్నారు. ఉద్యమం ఉవ్వెత్తున కొనసాగుతున్న సందర్భంలో తెలంగాణ గొంతుకై పార్లమెంటులో కొట్లాడారు. మరోవై పు.. ఆంధ్ర నాయకులు పార్లమెంటు సభలో పెప్పర్ స్ప్రే దాడి చేసినా తట్టుకొని నిలబడ్డా రు. తెలంగాణ ఆకాంక్షనే ధ్యేయంగా ముందు కు సాగారు. అప్పటి కాంగ్రెస్ తెలంగాణ ఎంపీలకు సారథ్యం వహిస్తూనే.. తెలంగాణ ఆవశ్యకతను కేంద్రానికి వివరిస్తూనే తన వాయిస్ వినిపించారు. మొత్తంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో పొన్నం పాత్ర మరువలేనిదనే చెప్పాలి. ఆయన పోరాటపటి మ వల్లే రాష్ట్రం సాధ్యపడిందనడంలోనూ ఎలాంటి అతిశయోక్తి లేదు.

### హుస్నాబాద్ ఎమ్మెల్యేగా న్యూ జర్నీ

మొన్నటివరకు కరీంనగర్ అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల నుంచి పోటీ చేసిన పొన్నం ప్రభాకర్.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తన ప్రస్తానాన్ని హుస్నాబాద్ మార్చారు. హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీష్ కుమార్‌పై 19,344 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆయనకు కేబినెట్‌లో చోటు లభించింది. దాంతో డిసెంబర్ 7న హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. తర్వాత 9న రవాణా, బీసీ సంక్షేమ శాఖలను కేటాయించారు. 18న తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

### ఆయనే సమర్థుడని..

పొన్నం ప్రభాకర్ ఆది నుంచి కాంగ్రెస్ పార్టీనే నమ్ముకొని ఉన్నారు. పదేళ్లు పార్టీ అధికారంలో లేకపోయానా.. రాష్ట్రంలో గడ్డు పరిస్థితులు ఎదుర్కొన్నా ఆయన ఏనాడూ ఇతర పార్టీల వైపు చూడలేదు. చాలా మంది పార్టీ పరిస్థితులను చూసి ఇతర పార్టీల్లోకి వెళ్లినా.. పొన్నం మాత్రం కాంగ్రెస్‌తోనే ఉండిపోయారు. మరోవైపు.. ఆయనకు ఉన్న పోరాట పటిమతో ఆయన అయితేనే పార్టీని నడిపించగలరని అధిష్టానం నమ్మకంతో ఉన్నట్లుగా తెలిసింది. పార్టీకి ఇప్పుడున్న క్రేజీని అలాగే కొనసాగించాలంటే పొన్నంకు పార్టీ బాధ్యతలు అప్పగించాలని హైకమాండ్ భావిస్తున్నట్లుగా సమాచారం.

### మంత్రిగా, పార్టీ చీఫ్‌గా..

మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు పార్టీ పగ్గాలు సైతం దక్కితే ఇక నుంచి ఆయన.. అటు మంత్రిగా ప్రజలకు సేవలందించడంతో పాటు పార్టీ అధినాయకుడిగా కార్యకర్తలకు, నాయకులకు దిశానిర్దేశం చేయనున్నారు. మంత్రిగా నియామకం అయినప్పటి నుంచే ఉమ్మడి జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించారు పొన్నం. మరికొద్ది నెలల్లోనే మున్సిపల్ ఎన్నికల రాబోతున్న నేపథ్యంలో ఇప్పటికే కరీంనగర్ కార్పొరేషన్‌ను టార్గెట్ చేశారు. అందులో భాగంగానే ఈ మధ్య పలువురు కార్పొరేటర్లు బీఆర్ఎస్‌ను వీడి హస్తం గూటికి చేరారు. ఇక.. పార్టీ బాధ్యతలు సైతం పొన్నంకే దక్కితే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చేరికలకు బ్రేక్ వేయగలమా.. అనే చర్చ జిల్లాలో జోరుగా నడుస్తోంది.

## రక్తదాన శిబిరం విజయవంతం చేయండి

### కవ్వంపల్లి యువసేన అధ్యక్షుడు రమేష్



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, తిమ్మాపూర్:** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినం ఈనెల 10వ తేదీ, సోమవారం ఉన్న దృష్ట్యా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలోని ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు రక్తదాన శిబిరం మరియు జన్మదిన వేడుకలు నిర్వహించనున్నట్లు కవ్వంపల్లి యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు కత్తి రమేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కవ్వంపల్లి అభిమానులు, యువసేన కార్యకర్తలు రక్తదాన శిబిరంలో పాల్గొనాలని కోరారు. జన్మదినానికి హాజరు అయ్యే వారు, శుభాకాంక్షలు తెలిపేవారు, ఎలాంటి బొకేలు కానీ, కండువాలు కానీ, శాలువాలు కానీ తీసుకొని రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏదైనా ఇవ్వదలుచుకుంటే ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు ఉపయోగపడే విధంగా నోటుబుక్కులు పెన్నులు పుస్తకాలను తీసుకురావాలని రమేష్ పిలుపునిచ్చారు.



## జర్నలిస్ట్‌ను పరామర్శించిన రోహిత్ రావు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ కరీంనగర్:** కరీంనగర్ పట్టణంలోని లోకల్ ఛానల్ వీడియో జర్నలిస్ట్, కెమెరామెన్ నరేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై రేనే హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలిసిన ఎమ్మెస్సార్ మనవడు, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావు నరేష్‌ను, ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. వారి పరిస్థితిని డాక్టర్ల ద్వారా తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. అంతేకాకుండా తనవంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.

## ప్రైవేటు వద్దు.. సర్కారు ముద్దు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** ప్రైవేటు బడులు వద్దు.. సర్కారు బడులు ముద్దు అని.. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య దొరుకుతుందని, రాష్ట్ర ప్రభుత్వం రాగిజావ, మధ్యాహ్నం భోజనం, వారానికి మూడు కోడిగుడ్లు, ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫామ్, ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన పట్టించడం లేని విద్య, ఆహ్లాదకరమైన వాతావరణంలో, విశాలమైన తరగతి గదులలో విద్యాబోధన ఉంటుందని బెజ్జంకి మండలం ముత్తన్నపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ శ్రీనివాస్ ఇంటింటా తిరుగుతూ విద్యార్థులను పాఠశాలలో చేర్పించుకుంటున్నారు. ఆయన శనివారం గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, సభ్యులతో కలిసి గ్రామంలో బడిబాట సందర్భంగా ఇల్లు ఇల్లు తిరిగి బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్‌తోపాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు మేకల పద్మ, సిఏ అనురాధ, అంగన్ వాడి ఉపాధ్యాయురాలు జి.స్వరూప, పొత్తూరి అంజయ్య, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# రామోజీరావుకు నివాళి అర్పించిన టీడబ్ల్యూజేఎఫ్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** రామోజీరావు మృతి పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కార్యాలయంలో నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొమ్మెర తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రామోజీరావు మృతి మీడియా రంగానికి తీరని లోటని అన్నారు.ఎన్నో ఒడిగడుగులు ఎదుర్కొని పత్రికారంగాన్ని, సినీ పరిశ్రమను స్థాపించి పత్రిక రంగంలో తనదైన శైలిలో ముద్ర వేశారని అన్నారు. పత్రికా రంగానికి వారు చేసిన సేవలు చిరస్మరనీయమని, వారు లోని లోటు ఎవరు తీర్చలేనిది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.



# ఎల్వోసి అందజేసిన ఎమ్మెల్యే

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** ఇల్లంతకుంట మండలం సోమారంపేట గ్రామానికి చెందిన సిహెచ్ రాజ్యలక్ష్మీ తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరారు. వెంటనే ఈ విషయం తెలుసుకున్న ఇల్లంతకుంట ఎంపిపి రమణారెడ్డి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకవెల్లగా వెంటనే రూ.2లక్షల యాభై వేల ఎల్ వోసి ని మంజూరు చేసి ఎంపీపీ కి అందజేశారు. ఎల్ వోసి మంజూరు చేసిన గౌరవ ఎమ్మెల్యే కి ఎంపిపి వి. వెంకటరమణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ తో పాటు మండల నాయకులు ఉన్నారు.



# సైబర్ నేరాలను నివారించవచ్చు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** సరైన అవగాహన ఉంటే సైబర్ నేరాలను నివారించవచ్చని రామడుగు మండల ఎస్సై సురేందర్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం రైజింగ్ సన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. స్మార్ట్ ఫోన్లలో వచ్చే అవసరం లేని లింకులను క్లిక్ చేసి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అవార్డు గ్రహీత గజ్జల అశోక్, శ్రీరామోజు సాయికుమార్, బండారి శ్రీకాంత్, బండారి సాగర్, రఘు, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రామోజీ రావు మృతికి సంతాపం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** ఈనాడు సంస్థల చైర్మన్ మృతికి అరబిందో సొసైటీ, పొట్టి శ్రీరాములు ఫౌండే షన్, శరత్ సాహితీ స్రవంతి, సాయినగర్ వెల్ఫేర్ సొసైటీ సంస్థల ప్రతినిధులు పాల్గొని నివాళులర్పించారు. కోల అన్నారెడ్డి, ఉప్పల రామేశం, సబ్బని లక్ష్మీనారాయణ, సంకెపల్లి నాగేంద్ర శర్మ, బొజ్జ రాజు, విశ్వనాథుల శ్రీనివాస్, ఎన్.సురేందర్ రెడ్డి, ఒజ్జల ప్రకాష్, రాజు యాదవ్, చిమ్మని శ్రీనివాస్, కొండా శివలింగం, కైరిక దేవారావు, కొండపాక చంద్ర మోహన్ నివాళులు అర్పించారు.



హైదరాబాదులోని రామోజీ గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు శనివారం ఉదయం మృతి చెందారు. మంత్రి పొన్నం ప్రభాకర్, శాసన సభాపతి గడ్డం ప్రసాద్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్ మల్ రెడ్డి రంగారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ రామోజీ భౌతికాయానికి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మానకొండూరు మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్ తదితరులు ఉన్నారు.

# అటువైపు వెళ్లారో... ..అంతే సంగతి మరీ....!!

**బస్టాండ్ ఆవరణలో జారిపడుతున్న వాహనదారులు**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** వాహనాల మీద వెళ్లే వాహన చోదకులు ఆదమరిచి అటు వైపు వెళ్లారో అంతే సంగతులు ఏమర పాటు వహించారో బైక్ పై నుండి పడాల్సిందే..!ఇది ఎక్కడో కాదు, ఏ మారుమూల గ్రామం లోనో,రోడ్డు బాగా లేకనో కాదు.సాక్షాత్తూ మండల కేంద్రం నడి బొడ్డున బస్టాండ్ ఆవరణలో ఇప్పటికే వందలాది మంది ఆ రోడ్డు పైన పడ్డారంటే నమ్మశక్యంగా ఉండదు.కానీ ఇది నిజం ఇక్కడ బైక్ మీదికెలి పడలేదంటే ఆశ్చర్యపడాలి. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలో కొద్దీ ఏళ్ల క్రితం సి. సి రోడ్డు నిర్మాణం చేపట్టారు ఈ రోడ్డు ఎలా నిర్మించారంటే నూనె పడితే తీసి ఎత్తుకునేలా అంత సున్నితంగా నిర్మించడం వల్ల రోడ్డు పై ఇసుక రేణువులు చేరడంతో వాహన చోదకులు బ్రేక్ వేస్తే చాలు జారీ పడాల్సిందే బస్టాండ్ ఆవరణలో వాహన చోదకులు బైక్ స్కిడ్




అయి పడడం నిత్య కృత్యం అయినది.రోజు ఇద్దరులేదా ముగ్గురు వాహనదారులు ఖచ్చితంగా పడతారని ఇక్కడ బస్టాండ్ ఆవరణలో బిజినెస్ చేస్తున్న వ్యాపారులు పేర్కొనడం గమనించదగ్గ అంశం.కావున ఆర్ టీ సి అధికారులు వెంటనే ఈ రోడ్డు ను కరుకు గా తయారు చేసి వాహన చోదకుల ను కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.రోడ్డు నిర్మించినపుడు మాములుగా సి. సి రోడ్లను గరుకుగా లేదా పైన గీతలు వేసి ప్రమాదాలకు గురికాకుండా నిర్మిస్థారు కాని ఈ రోడ్డును అందుకు భిన్నంగా నిర్మించారు.ఇప్పటికయినా అధికారులు మేల్కొని ఈ రోడ్డు ను సరిచేసి ప్రమాదాలకు నెలవు కాకుండా చూడాల్సిన భాధ్యత ఎంతయినా ఉంది.

# నిద్రమత్తులో విద్యాశాఖ అధికారులు

**ప్రభుత్వం మారినా చర్యలు శూన్యం**

**కార్పోరేట్‌కు కొమ్ము కాస్తున్న ప్రభుత్వం**

**విద్యార్థి నేత జూపాక శ్రీనివాస్ ధ్వజం**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ పెద్దపల్లి:** జీవో 1ని పూర్తిగా విస్మరించి,ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలలు ధనార్జనే ధ్యేయంగా డి.ఎఫ్.ఆర్.సి అనుమతి లేకుండానే ఇష్టానుసారుగా ఫీజులు లక్షల్లో పెంచి విద్యార్థులను విద్యార్థులు తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతున్నారని తెలంగాణ రాష్ట విద్యార్థి నేత జూపాక శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రైవేటు విద్యాసంస్థలు అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా ఐఐటి ఫౌండేషన్, ఇంటర్నేషనల్, ఈ టెక్నో పేర్లతో ప్రచారాలు నిర్వహిస్తూ విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షిస్తూ



లక్షల్లో ఆర్థిక దోపిడికి గురి చేస్తున్నారని దీని మీద విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం వారితో లోపాయికారీ ఒప్పందమా అని జూపాక శ్రీనివాస్ మండిపడ్డారు. ప్రకటనలకే పరిమితమైన విద్యాశాఖ అధికారులు అనేక ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలు యథేచ్ఛగా పాఠ్యపుస్తకాలు, బుక్స్, డ్రెస్ మెటీరియల్, అమ్ముతున్న పాఠశాల విద్యాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించకుండా పరోక్షంగా వారికి సహకరించే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సీబీఎస్ఈ అఫ్లిలేషన్ ఒక చోట చూపించి, దానికి అనుబంధంగా అనేక బ్రాంచులు ఏర్పాటు చేస్తున్నారని అధికారుల దృష్టికి వచ్చిన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయకపోవడంతో లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ మరియు డొనేషన్ల పేరుతో లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న విద్యాశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని దీనిపైన వెంటనే ఉన్నత అధికారులు ఫీజు నియంత్రణ చట్టం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు పెట్టిన భర్తీ చేయాలని, పూర్తిస్థాయిలో జిల్లా విద్యాశాఖ అధికారులను మండల విద్యాశాఖ అధికారులు నియమించాలని లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని శ్రీనివాస్ హెచ్చరించారు.



# ఫ్యాషన్ ఐకాన్.. జాన్వీ కపూర్

జాన్వీ కపూర్ ఒక టైంలెస్, బహుముఖ ఫ్యాషన్ ఐకాన్. ఆమె ప్రత్యేకమైన శైలి ఎంపికలతో ఆమె అభిమానులను స్థిరంగా ఆశ్చర్యప రుస్తోంది. ఆమె ఆలోచనలో పడిపోయిన నేలపై కూర్చున్న ఆమె ఇటీవలి పోర్ట్రెయిట్, కలలు కనే గాంభీర్యాన్ని వెదజల్లుతుంది. ఒక పీరియాడికల్ ఫిల్మ్ రోల్‌కి సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. అది సినిమాల్లో అయినా లేదా రన్‌వే మీద అయినా, మనీష్ మల్హోత్రా, గౌరవ్ గుప్తా వంటి భారతీయ డిజైనర్లను జాన్వీ నిలకడగా విజేతగా నిలిపింది. వారి క్రియే షన్‌లను అప్రయత్నంగా తీసుకువెళ్లగల ఆమె సామర్థ్యం ఆమెను భారతీయ ఫ్యాషన్‌కు ఆదర్శ రాయబారిగా చూపుతోంది. ప్రస్తుతం తెలుగులో కూడా ఆమె బిజీ హీరోయిన్ అయిపోయింది. ఎన్టీఆర్ సరసన నటిస్తుండగా.. తదుపరి రామ్‌చరణ్‌తో పాటు పలువురి హీరోల సరసన నడిస్తున్నట్లు సమాచారం.

cinema

